

[illegible]


గల్లంపాటి
వెంకటసుబ్బయ్య

సాయంకాలం బడి వదలగానే పిల్లలు వెళ్ళి పోయ్యారు. శంకరంగారు కూడా వెళ్ళడానికి ఉద్యుక్తులౌతున్నారు—గొడుగూ, పుస్తకాలు సర్దుకుని. "సార్!" అని పిలిచా రెవరో.

శంకరంగారు పుస్తకాలు సర్దుకుంటూనే 'ఎవరూ ?' అన్నారు. [illegible]

కాల అన్వేషణతో శంకరంగారు కూడా ఆ విషయం మర్చిపోయ్యారు. ఐదు నిమిషాలపాటు షీపికను పరీక్షించినతర్వాత గానీ దొరకాల్సిన పుస్తకం దొరకలేదు. ఆ పుస్తకాన్ని తీసుకుని శంకరంగారు వెళ్ళబోయ్యారు. "స్టాఫ్ రూమ్" ద్వారానికి అవతల నిల్చున్న కుర్రాడు జంకుతూ మళ్ళీ పలకరించాడు.

"సార్ !"



ఇందాక ఆ కుర్రాడు పిల్చిన సంగతి అప్పటిగ్గానీ జ్ఞాపకం రాలేదు శంకరంగారికి.

'అన్నట్టు—నువ్వు ఇందాక పిల్చావుగదోయ్ ?' ప్రశ్నించారు తన మతిమరుపుకు నవ్వుకుంటూ.

"అవునండి" అన్నాడు కుర్రాడు తల వంచుకుని

'ఏం' అన్నట్టుగా చూశారు శంకరంగారు.

కుర్రాడు తల వంచుకుని నిలబడ్డాడేగానీ జవాబుమాత్రం చెప్పలేదు.

"ఏమిటబ్బాయ్ . . . . ఊఁ . . . జవాబు చెప్పు" కుర్రాడి భుజంమీద చెయ్యేసి ప్రశ్నించారు ఆ కుర్రాడి హృదయంలో గూడుకట్టుకున్న యేదో బాధకు శంకరంగారి స్పర్శ చల్లగాలిలా సోకి కన్నీళ్ళ రూపంలో బుగ్గలమీదికి జారింది.

"ఛ. . . ఎందు కలా ఏడుస్తావ్ . . . చెప్పు... ఫరవాలేదులే."

"మా నాన్న .... నా .... పుస్తకాలు పొయ్యిలో .... పారే .... శాడండి." ఏడుపును చీల్చుకొని తెరలు తెరలుగా వచ్చాయి మాటలు.

శంకరంగారు ఆశ్చర్యపోయ్యారు.

"ఎందుకూ ?" ప్రశ్నించారు.

"నాకు జీతం కట్టలేడటండి."

ఇందాక ఆనందంగా ఉన్న శంకరంగారి మనస్సు అదో రకంగా మారిపోయింది. తేలిగ్గా, ఉల్లాసంగా ఉన్న హృదయం—భారంగా, విషాదంగా మారిపోయింది. ఆ బాధతో కుర్రాడికేసి చూశారు. చిరిగిపోయి, భుజాలను నగ్నంగా ప్రదర్శిస్తున్న కాకీచొక్కా, అంచులు చివికిపోయి, రంగు వెలిసిపోయి, ఏవో రెండు రంగులకు మధ్యస్తంగా ఉన్న నిక్కరు, దుబ్బుగా పెరిగిపోయిన క్రాపు, అమాయకత్వం కన్నా దీనత్వం ఎక్కువగా కనిపించే కళ్ళు .. కుర్రాడికేసి చాలాసేపు చూడలేకపోయ్యారు శంకరంగారు.

బడితలుపులు మూసి అప్పుడే ఇంటికెళ్ళుతున్న హెడ్మాష్టరుగారు శంకరంగారిని చూసి పలకరించారు

"శంకరంగారూ ! వస్తారా !"

"ఇదిగో నాన్నా ! సాయంకాలం మా ఇంటి దగ్గరకి రా .... అన్నివిషయాలూ సావధానంగా మాట్లాడుకుందాం."

"వస్తారా ? .... పనుందా ?" మళ్ళీ పలకరించారు హెడ్మాష్టరుగారు.

"ఇదిగో వస్తున్నానండీ" అంటూ హెడ్మాష్టరుగారితోకూడా ఇంటికి బయల్దేరారు శంకరంగారు

చొక్కాతో కళ్ళు తుడుచుకొని వెళ్ళిపోయ్యాడు కుర్రాడు. శంకరంగారికి కుర్రాడితో సరిగ్గా మాట్లాడలేకపోయామని మనస్సు పీడించసాగింది.

ఆరోజు సాయంకాలం మనసేం బాగుండనందువల్ల అలా చల్లగాలికోసం వెళ్ళారు శంకరంగారు. ఆ కుర్రాడిరూపం—షడ్జమానికీ, నిషాదానికీ మధ్య, మధ్యమంలోపలికే కంఠస్వరం, వెడల్పుగా, దీనంగా చెట్ల నీడలోని చెలమల్లా విషాదంగా కనిపించే కళ్ళు, శంకరంగారికి ప్రతిచోటా కనిపించాయి. చీకటి భూమ్యాకాశాల మధ్య వ్యాపించి రెంటినీ యేకం చెయ్యాలని ప్రయత్నిస్తోంది చీకటిని చూసి భయపడ్డ వెలుగు ముద్దగా పడమట కుంకుతోంది మేఘాలు బరువెక్కి, దక్షిణ వేపు నున్న కొండమీదికి 'మేత' కు దిగాయి. 'మొగిలు మేతకు దిగేనరికి' వానొస్తుందేమోనని శంకరంగారు ఇంటికి మళ్ళారు.

ఇంట్లోకెళ్ళబోతున్న శంకరంగార్ని చూసి అరుగుమీద కూచున్న కుర్రాడు ఠిగ్గున నిలబడ్డాడు. లోపలికెళ్ళకుండానే అలాగే అరుగుమీద కూచున్నారు శంకరంగారు. దూరంగా అరుక్కు ఆనుకుని నిలబడ్డాడు కుర్రాడు

"గోపీ !" కళ్ళజోడు తీసి ముఖం తుడుచుకొని దగ్గర కొచ్చాడు గోపి.

"ఎందుకోయ్ మీ నాన్న పుస్తకాలు పొయ్యిలో పారేశాడు ?"

"ఏమోనండి."

'జీతం కట్టలేక పన్నాక ?'

"అవునండి" అన్నాడు గోపి.

"మీ నాన్న ఏం చేస్తుంటాడు."

కాస్సేపు ఆలోచించి గోపి అన్నాడు.

"వెంకురెడ్డిగా రింట్లో పాలేరుగా ఉన్నాడండి."

శంకరంగారు ఆలోచనలో పడ్డారు. గోపీ నాన్నను పిల్చి మాట్లాడితే .... ? చెట్టుకుతగ్గ గాలన్నట్టు అతనికీ కష్టా లుండనే ఉంటాయి. లేకుంటే జీతం కట్టలేననడు. గోపీని మరి రెండు సంవత్సరాలపాటు చదివిస్తే ఎలాగో మెట్రిక్యులేషన్ పాసవుతాడు. .... శంకరంగారికి తన చిన్నతనం .... దినానికో ఇంట్లో భోజనం చేస్తూ చదివిన దినాలు మనోవీధిలో మెదిలాయి. ఆనాటి తన చిన్నిహృదయంలో నిరాశ చోటుచేసుకున్నప్పుడు సహృదయుల చిరునవ్వు—ఒక ధైర్యవచనం అతని కెంత ఊపు నిచ్చాయో జ్ఞాపకంవచ్చాయి... విశ్వితాభిప్రాయంతో గోపీకేసి చూశారు శంకరంగారు. బుగ్గలమీదికి జారడానికి సిద్ధంగా ఉన్నాయి కళ్లలో నీళ్ళు. లేచి గోపీదగ్గరికెళ్లి కళ్ళు తుడుస్తూ అన్నారు.

"జీతం నేను కడితే నువ్వు చదవడానికి, మీ నాన్నకు అభ్యంతరం లేదుకదూ ?"

గోపీ ఆశ్చర్యంతో చూశాడు.

"అదేమోనండి" అన్నాడు కాస్సేపటికి.

శంకరంగారికి మరో కొత్తసమస్య యెదురైంది దీన్నెలా పరిష్కరించాలో వారికి అర్థం గాలేదు

"సరి! ఆ విషయం మీ నాన్నతో నేను మాట్లాడతాను. నువ్వు ఇంటికెళ్ళి చదువుకో" అన్నారు.

గోపీ కదల్లేదు.

"భయమా ?" అన్నారు శంకరంగారు నవ్వుతూ.

"మా నాన్న కొడతారండి."

"అలాగైతే యిక్కడే భోంచేసి పడుకో తెల్లవారి మీ నాన్నతో మాట్లాడదాం."

గోపీముఖం వికసించింది. కాని శంకరంగారి పెదవులమీద విషాదమ్మైన చిరునవ్వు ప్రాకింది. పిల్లలకు ఆనందం, దుఃఖం రెండే తెలుసు— కానీ వీటి రెంటి మధ్యేమార్గం గానీ, సమన్వయంగానీ తెలీదు. ఈ స్థితి ఒకరకంగా సుఖప్రదమ్మైంది. ఈస్థితిలో మెదడునుకొరికే ఆలోచన లుండవు .... పాపం .... జీతం కడతా ననగానే ఎంత పొంగిపోయ్యాడు గోపి .... శంకరంగారి ఆలోచనలు తీగలు సాగుతున్నాయి. జీతం కడతానన్నాడు గానీ ఎలా కడతాడు ? వచ్చే ఎందాయాభై రాళ్లతో ఏడుప్రాణాలు బ్రతకాలి. వయస్సువచ్చిన రెండో కూతురు, పెళ్లివయస్సు మీరిపోతూన్న మొదటి కూతురు, మరుసటి సంవత్సరం పైచదువుల కెళ్ళవలసిన కొడుకు, ముసలితల్లి మందులు — ఇలాంటివి శాంతి లేకుండా చేస్తున్న గడ్డుసమస్యలు. ఇలాంటివాటితో బ్రతుకు దినదిన గండం ......

శంకరంగారి భార్య వెంకటలక్ష్మమ్మ శంకరం

లు చూశారు. మూడైదు సంవత్సరాల క్రితం ఆ బాధతో ఆరిపోయినవన్న, ఆత్మశక్తితో ఈ సొగసుల్ని చూసే ధైర్యం అనిపిస్తుంది మిణుకుమిణుకుమంటున్నాయి. శంకరంగారికి అదొక ఆశాదీపం!!

"ముందు ఈ అబ్బాయికి పెట్టు .... తర్వాత నేను భోంచేస్తాను" అన్నారు.

ఆవిడ గోపీని భోజనానికి పిలిచింది. కానీ గోపీ అనుమానిస్తూ నిలబడ్డాడు. శంకరంగారు లేచి గోపీని భోజనానికి పంపి మళ్ళీ అరుగుమీదనే కూలబడ్డారు...

కాస్సేపటికి ఎవరో ఒకతను వచ్చి "నమస్కారమయ్యా!" అన్నాడు. ఆ కంఠంలో ఉండవలసినంత మర్యాద, వినయం లేవు!

"ఎవరు ?"

"నేనయ్యా! కొండయ్యని."

తనేదో జగద్విదితుడైనట్టు అన్నాడు కొండయ్య. శంకరంగారు కొండయ్యకేసి చూశారు. కొండయ్య కొండలా లేకున్నా చెయ్యెత్తు గండశిలలా ఉన్నాడు.

"ఆ విషయం తెలుస్తూనే ఉంది. మీ కెవరు కావాలి ?"

"వాడే .... ఆ గోపిగాడు .... నో ఓడికి పోవ్వాలుగా .... తొందరగా నా ఎదుట పెట్టాడు."

"ఆ అబ్బాయి నీకేంగావాలి?"

"నాకు .... నా కొడుకయ్యా" తిరాగ్గా అన్నాడు కొండయ్య.

"ఆ అబ్బాయితో పని ఏంటని ?"

"ఎందుకా .... ? పిల్చి ఏందేస్తాను .... ఎదవను .... నువ్వు చెప్పయ్యా. నే నదివానా...మా అబ్బ జది వాడా...మా తాత చదివాడా....ఆ ఎదవ చదవడానికి... ధధ ఎదవ .... ఎదవ" అసహ్యంగా అన్నాడు కొండయ్య.

"అలాగా ? .... ఇలా కూర్చో" తను జరిగి తన ప్రక్కనే చోటు చూపించారు శంకరంగారు.

శంకరంగారికి ఊళ్ళో మంచివాడన్న మంచి పేరుంది. అసలు వెంకురెడ్డి శంకరంగార్ని గౌరవించడం కొండయ్య ఎరుగు! అందువల్ల శంకరంగారు తన ప్రక్కన కూర్చోమనగానే కొండయ్య మనిషి మెత్తబడిపోయాడు.

"అరా .... ఫరవాలేదులే బాబూ" అన్నాడు. కొండయ్య కంఠంలో ముందటి విసురు, విసుగు ధ్వనించలేదు.

శంకరంగారి చిరునవ్వు తెల్లటి మీసాల వెనుకే ఆగిపోయింది.

"ఫరవాలేదులే కూర్చో" మళ్ళీ అన్నారు శంకరంగారు.

కొండయ్య వేలిమీద కూచుని చెప్పడం ప్రారంభించాడు—

"మా జనుకు కావా కవిన్నంటనుకు బాబూ! ఇప్పు పడితే కుండగాల్తుంది. లేకుంటే కడుపు ఎండగాల్తుంది. వెంకురెడ్డికాడ నాకో మున్నూరు కూపాయిల అప్పుంది బాబూ. పిల్లింటికాడ నేను జీతానికుండి ఆ బాకీ తీరుస్తుండాను .... వాకాడ ఓ కొజాంది బాబూ .... అది భో మంచిది. నేను ఖూల యేసే యెయ్యంగానే అది అగెత్తుకుంటుంది. నేనుగాని కొజాలు పట్టేది మొదలు జాతికి తిరాగిపోవడి వడతాను ...." చెపుతోన్నే

# తల్లి మనసు

"ఊఁ .... చెప్పు ...." అన్నారు శంకరంగారు.

కాళ్ళు అనుమానించాడు కొండయ్య. చివరికి చేతులు నలుపుకుంటూ .... ఆరచేతిలో గీతలు గిస్తూ అన్నాడు—తల వంచుకుని.

"ఏం లేదయ్యా ! .... మా గోపిగాడు వెంకురెడ్డింటికాడ జీతాని కుదిరితే నా అప్పు తీర్తుంది .... నేను కొజాలు పట్టి అట్టా కొంత యీడు స్తాను."

శంకరంగారు తుళ్ళిపడ్డారు. గోపీని పాలేరుగా ఊహించుకోలేకపోయ్యారు.

"ఆ మాట కాదనకు కొండయ్యా ! కానీ నామాటకూడా కాస్త విను. ఆ వడేపిల్లవాడు మరి రెండేళ్ళు పట్టాడంటే గోపి ప్రయోజకుడౌతాడు. అబ్బాయి మెట్రిక్యులేషన్ పాసయ్యాడంటే నీ మూడు వందల బాకీ తీరడం ఎన్నాళ్ళు?"

శంకరంగారి మాటలకు కొండయ్య అడ్డుతగిలాడు.

"వల్లగాదు బాబూ ! అందాకా రెడ్డోరు ఊరుకోరు."

శంకరంగారికి యీమాట చెప్పడానికి పాలుపోలేదు. పట్టమంటే పాముకు కోపం, విడమంటే కప్పకు కోపంలాగుంది పరిస్థితి. గోపీ చదువు చాలించి పాలేరుకావడం వారికి సుతరామూ ఇష్టం లేదు...అలాగే విశ్చబ్దంగా కూచున్నారు. కాస్సేపటికి కొండయ్య అన్నాడు.

"అంతకన్నా చేసేదాని కింకోటి లేదు బాబూ. మీరు చెప్తే వాడు ఇంటాడు. మీరే సెప్పాలమ్మొండోడికి....వాడు మీరు సెప్తేగాని యినడు."

"కొండయ్యా ! నువ్వు లక్ష చెప్పు. నీకు కష్టముందని పిల్లాణ్ణి అన్యాయం చెయ్యడం న్యాయంకాదు." తెగేసిచెప్పారు శంకరంగారు.

కొండయ్యలో ఉన్నట్టుండి తీవ్రమైన మార్పు వచ్చింది. కోపంతో కనుకొలకులు ఎర్రబడి, కను బొమ్మలు ముడిపడుకున్నాయి. తలకు చుట్టుకున్న తుండుగుడ్డ తీసి విలాగ్గా విదిలిస్తూ అన్నాడు.

"అట్టదీ ! అయిమాట బాగాగుంది. నేను వచ్చాక ఆ ఎదవను రాజ్యా లేలమను." విసురుగా లేచి వెళ్ళిపోయ్యాడు కొండయ్య. కొండయ్యలో వచ్చిన ఈ మార్పుకు ఆశ్చర్యపోయ్యారు శంకరంగారు.

తలుపు సన్నగా సందుచేసుకొని బిక్కుబిక్కుమంటూ తొంగిచూశాడు గోపి. గోపీముఖంలో దీనత్వం మూర్తీభవించింది. పెదవుల్ని బిగబట్టి

భారతకథ విన్న కుర్రవాణ్ణి తండ్రి ఇలా అడిగాడు: ఏరా నాన్నా! భీముడు జి. టి. ఎక్స్‌ప్రెస్‌ను ఆపగలడంటావా?

కుర్రాడు: ఏమో! ఆ రైలు నేను ఎక్కలేదుగా.

ఏడుపు ఆపుకుంటున్నాడు. గోపీని చూడగానే శంకరంగారు మళ్ళీ ఈలోకంలో కొచ్చారు.

"గోపీ ఇలారా." పిల్చారు శంకరంగారు.

కళ్ళు తుడుచుకొని దగ్గరకొచ్చి నిలబడ్డాడు గోపి.

"భోంచేశావా ?"

అవునన్నట్టు తలూపాడు గోపి.

"రేపు నేను వెంకురెడ్డిగా రింటికెళ్ళి వారితో మాట్లాడి అన్నీ సరిచేస్తాను. నువ్వు ధైర్యంగా ఉండు. వారు తప్పకుండా అంగీకరిస్తారు" అన్నారు శంకరంగారు.

గోపీ తలూపాడు.

కదవకానుకొని సిరి మాటలు వింటున్న వెంకట లక్ష్మమ్మ అంది.

"ఏమండీ భోజనానికి లేస్తారా ?"

అంగవస్త్రం విదిలించి భుజానేసుకొని, గోపీ భుజం తట్టి ఇంట్లోకెళ్ళారు శంకరంగారు. పెరట్లోకెళ్ళి కాళ్ళూ చేతులూ కడుక్కుని సంధ్యావందనం చేసి భోజనానికి కూచున్నారు. ముసలితల్లి నంటింటి ముందువాలో కూచొని 'భజగోవిందం' పాడుకొంటోంది వయస్సు శిథిలం చేసిన కంఠ స్వరంతో. వారి పెద్ద కూతురు జొంతలు వరచి పిల్లల్ని పడుకోపెడుతోంది. రెండో కూతురు మళ్ళీ లాంతరు వెలుగులో 'బాకే సీనుత' ముగ్గులు వేర్చుకుంటోంది. గోపీ శంకరంగారి పిల్లల్తో వేరాడు చదువుకోడానికి. కిరసనాయిలు దళ్ళామీద హరికేన్‌లాంతరు ఉంచి చదువుకుంటున్నారు—పిల్లలు.

పిన్నగంటాకుకూరతో కలిపి భోంచేస్తున్న శంకరంగారికి వీధిలో ఎవరో పిలవడం వినిపించింది.

"గోపీ ! ఎవరో పిలుస్తున్నారు చూడు" అన్నారు శంకరంగారు. గోపీ బయటికెళ్ళాడు.

శంకరంగారి భోజనం పూర్తయినవరకూ వెళ్ళిన గోపీ తిరిగి రాలేదు. చెయ్యి కడుక్కుని పెరట్లో నుంచి వస్తున్న శంకరంగారికి తలవాకిలికి ఆనుకొని నిలబడ్డ గోపీ కనిపించాడు.

"ఎవరు గోపీ పిలిచింది?"

గోపీ జవాబు చెప్పలేదు.

శంకరంగారు తలుపులు తీసుకుని బయటికొచ్చారు. అరుగులకు బారెడుదూరంలో ఎవరో ఒకావిడ నిలబడి ఉంది. పేదిదిపాల కాంతి ఆవిడ ఎంత నలుపో తెలుపుతోంది. కాయకష్టంలో గిటకబారిన శరీరం, చిక్కుపడి చీకి పొడలా అల్లుకుపోయిన జుత్తు, చీకట్లో దూరాన కనుపించే అగ్నిజ్వాలలా నల్లటి ఫాలంలో ఎర్రటి కుంకుమ ..

"దండం అయ్యోరూ ! పీడు వచ్చాడా ఈండికి."

"ఎవరు ?" ప్రశ్నించారు శంకరంగారు.

"పీడే బాబూ, మాపీడు" అంది ఆవిడ కాస్త నవ్వుతో.

శంకరంగారికి అర్థం గాలేదు.


"మా వాన్నండి" అన్నాడు శంకరం వెనుక నుంచి.

"పీడేమన్నాడు బాబూ, గోపి వదూకోడానికి ఒప్పేసుకున్నాడా ?" మళ్ళీ ప్రశ్నించిం దావిడ.


"లేదు" అన్నారు శంకరంగారు.

(48 వ పేజీ చూడండి)

వసంతకుసుమాకరము.
మధుమేహము (DIABETES)
అతిమూత్రము మొదలగు వ్యాధులను
పోగొట్టి బలము నిచ్చును
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము.
ఆలమూరు పోస్టు = చింతలూరు. = తూర్పుగోదావరిజిల్లా.
ఏజెన్సీ :- ౨, రతన్ బజారు, మద్రాసు-౧.




అమృతములాంటి రుచి పండిన పళ్ల
సువాసన మా సరకులో ప్రత్యక్షంగా
కనబడును.




ప్రజల ఎన్నిక పొందినవి
కోహినూర్ కన్ఫెక్షనరీ ప్రైవేట్ లిమిటెడ్,
మదరాసు - 26
EP

# తల్లి మనసు

(18వ పేజీ తరువాయి)

"గోపి రెడ్డొరింటికాడ బేతానికి పోతే పీడు కొబాలు పడతాట్రా ?"

"ఔను"

"ఈ కొజా యాణ్ణుంచి దాపరించిందబ్బా !" ఆలోచనలో తల గోక్కుంటూ అందావిడ.

శంకరంగారు, గోపి అలాగే నిలబడ్డారు. కాస్సేపటికి అవిడే అంది.

"గోపీ ! బయపడమాకు రేప్పొద్దున బళ్లోకి పోదూగానిలే !"

అవిడ వెళ్లిపోయింది శంకరంగారు ఆశ్చర్య పొయ్యారు—అవిడ మాటకు కొండంత కొండయ్యను కాదని పిడికెడంత లేని ఈవిడ గోపిని బడికెళ్లమంటే కొండయ్య అగ్గిరాముడై పోడూ ? లేకుంటే కొండయ్య కండలు తిరిగిన దండలకంటె ఈవిడ చూపులే బలిష్ట మైనవేమో !

"గోపీ మీ అమ్మనుచూస్తే మీనాన్నకు భయమా ?" ప్రశ్నించారు శంకరంగారు.

ఎక్కడో చూస్తూ, దిగాలుగా ద్వారబంధానికి నిలబడ్డ గోపీకి నవ్వొచ్చింది

"లేదండి మా నాన్న ప్రతిరోజూ మా అమ్మని చావగొడతాడండి ఆ దెబ్బలు మా అమ్మకు లెక్కే లేదండి నవ్వుతూనే ఉంటుంది" అన్నాడు నవ్వుతూ

*   *   *

తెల్లవారుజామున కొండయ్య కంఠం విన్న శంకరంగారు దిగ్గున లేచి వీధిలో కొచ్చారు వీధిలో అరుగుమీద గోపీ ఇంకా పడుకొనే ఉన్నాడు. కొండయ్య కొడుకును నిద్ర లేపుతున్నాడు శంకరంగారలాగే వాకిట్లో నిలబడ్డారు

"ఒరేయ్ ! లెయ్‌రా ! లెయ్ !"

గోపీ కళ్లు నులుముకుంటూ నిద్ర లేచాడు. నిట్టూరుస్తూ కొండయ్య అరుగుమీద కూలబడ్డాడు ఎందువల్లనో కెంపుదేరిన అతని కళ్లలో—విషాదచ్ఛాయలు అలుముకున్నాయి.

"ఒరేయ్ ! రేతిరి నా కొజా సచ్చిపోయింది" అంటున్నాడు కొండయ్య

శంకరంగారు ఆశ్చర్యంతో స్తంభించిపొయ్యారు. గోపికి నిద్రమత్తు వదిలిపోయింది ఆశ్చర్యంతో కొండయ్యకేసి చూస్తుండిపొయ్యాడు

"రేతిరి పండుకునే ముందు ఈ సేతుల్తోనే నా కొజాకు సెదురేశాను దాంట్లో ఏముందో యేమొ తెల్లారి మూసేసరికి సచ్చిపడుంది"

"చెదుట్లో ఏమీ ఉండదు నాన్నా" అన్నాడు గోపి

"ఏముందో, ఏం లేదో రుణానుబంధం తెగి పోయింది—సచ్చిపోయింది పోనీ ! నువ్వియాల నుంచి బళ్లోకెళ్లి బుద్ధిగా సదువుకో బళ్లో కెళ్లే ముందు గుడిసె కాడికి రా. సద్ది తాగుదూగాని నే పోతా." శక్తిలేనివాడిలా కర్ర పొడుచుకుంటూ వెళ్లిపొయ్యాడు కొండయ్య

తల్లి మనసంటే ఏమిటో ఊహించుకుని తృప్తిగా నిట్టూర్చారు శంకరంగారు. ★